MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 26-08-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ప్రభుత్వ పాఠశాలలో 400 వందల మంది విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**కూకట్ పల్లి, ఆగస్టు 25 (క్రైమ్ మిర్రర్) :** యూత్ ఫర్ సేవా, ఓ సాఫ్ట్వేర్ సంస్థ ఆధ్వర్యంలో కూకట్ పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ చేశారు. మంగళవారం ఉదయం పాఠశాల ఆవరణలో కూకట్ పల్లి మండల విద్యాధికారి రవీందర్ రాజు ఆధ్వర్యంలో సుమారు 400 విద్యార్థులకు బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా ఎం ఈ ఓ రవీందర్ రాజా మాట్లాడుతూ పేద మధ్యతరగతి చెందిన విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాల విద్యార్థులకు చేయుతనందించడం అభినందనీయమన్నారు. యూత్ సామాజిక సేవా కార్యక్రమంలో ముందుండి పేద విద్యార్థులకు అండగా నిలవాలని ఆయన కోరారు. స్వచ్ఛంద సంస్థల అందించే సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను ఉత్తమంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సేవా ప్రతినిధులు, సాఫ్ట్ ప్రతినిధులు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తికి స్వరం.. పాటకు పరవశం.!!

- పుష్కర కాలంగా ఆధ్యాత్మిక గీతాల ఆలాపన
- అయ్యప్ప పాటలతో భక్తులను మైమరపిస్తున్న సమ్మయ్య
- ఆధ్యాత్మిక గానంలో తనకంటూ ప్రత్యేక స్థానం
- అమరేశ్వరుడి కీర్తనలతో ప్రత్యేక ముద్ర



3లో



కృష్ణా నది చెంతనే ఉన్న..

నీటిపారుదల శాఖ మంత్రి ప్రాంతంలోని నీటి సమస్య

# కృష్ణమ్మ చెంతనే.. గుక్కెడు నీటికి కష్టాలే...!

- పాలకీడు మండలంలోని పలు గ్రామాల్లో తీవ్ర తాగునీటి సమస్య
- కృష్ణా నది నుంచి పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని ప్రజల డిమాండ్
- నీటి సమస్యపై తాత్కాలిక చర్యలు కాదు... శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

కృష్ణా నది సమీపంలో ఉన్నప్పటికీ పాలకీడు మండల ప్రజలు గుక్కెడు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. వేసవలో పరిస్థితి మరింత దయనీయంగా మారుతుంది. బోర్లు ఎండిపోవడం, ట్యాంకర్లు సరిపోవడం లేదు. కృష్ణా నది నుంచి వెంటనే పైప్‌లైన్ ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీరు అందించాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.



"మా గ్రామాలు కృష్ణా నది చెంతనే ఉన్నా తాగునీటి కోసం ప్రతిరోజా ఇబ్బందులు పడుతున్నాము. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పైప్‌లైన్ ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపాలి. ఇది మా ప్రజల ప్రాథమిక హక్కు.



జాన్ పహాడ్ దర్గా
గ్రామపంచాయతీ ఉపసర్పంచ్
**రాజు రాథోడ్**

**సమస్యతో ఇబ్బందిపడుతున్న గ్రామాలు**

- జాన్ పహాడ్ దర్గా
- రాయపాడు
- పాలకీడు
- నాగులపల్లి
- చింతకుంట
- మునగలపాడు
- ఇతర గ్రామాలు

2లో

కృష్ణా నది నుంచి పైప్‌లైన్ ఏర్పాటు చేయండి.. ప్రజల దాహం తీర్చండి..!

## 22 – ఏ జాబితా నుంచి సర్వే నంబర్ 151ను తొలగించాలని కుత్బుల్లాపూర్ వాసుల వినతి

**ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రజలకు న్యాయం చేయాలి**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 25 (క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని చింతల్ విజయనగర్ కాలనీకి సంబంధించిన సర్వే నంబర్ 151ను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కోరుతూ కాలనీ వాసులు కుత్బుల్లాపూర్ తహసిల్దార్ బి. రాజేష్, కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ కు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. కాలనీ వాసుల వివరాల ప్రకారం.. సర్వే నంబర్ 151 పరిధిలోని సుమారు 15 ఎకరాల భూమి 1955-56 సంవత్సరం నుంచే పట్టా భూమిగా రెవెన్యూ రికార్డుల్లో నమోదై ఉందని తెలిపారు. 2015-16 వరకు కూడా పహాణీలలో సదరు భూమిని పట్టా భూమిగానే నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అయితే.. ఆ తర్వాత రెవెన్యూ రికార్డుల్లో ఎలాంటి స్పష్టమైన కారణాలు లేకుండా సర్వే నంబర్ 151ను ప్రభుత్వ భూమిగా పేర్కొన్నారని కాలనీ వాసులు ఆరోపించారు. గతంలో ఈ ప్రాంతంలో లే-అవుట్లు ఏర్పడి, సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ద్వారా భూముల రిజిస్ట్రేషన్లు కూడా జరిగినట్లు తెలిపారు. తద్వారా అక్కడ అనేక కాలనీలు ఏర్పడి ప్రజలు నివాసాలు ఏర్పాటు చేసుకున్నారని వివరించారు. ప్రస్తుతం సర్వే నంబర్ 151 22ఏ నిషేధిత జాబితాలో ఉండటంతో, తమ ఆస్తులను అవసరమైన సందర్భాల్లో విక్రయించేందుకు ప్రయత్నించినప్పుడు రిజిస్ట్రేషన్లు జరగడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఏళ్లుగా ఆస్తులు



కలిగి ఉన్నప్పటికీ వాటిపై లావాదేవీలు నిర్వహించుకోలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. 1955-56 నుంచి పట్టా భూమిగా నమోదైన రెవెన్యూ రికార్డులను పరిశీలించి, సర్వే నంబర్ 151పై సమగ్ర విచారణ జరిపి, నిషేధిత 22ఏ జాబితా నుంచి తొలగించి రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం చేయాలని వారు అధికారులను కోరారు. ఈ విషయంపై ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి తమ సమస్యకు న్యాయం చేయాలని చింతల్ విజయనగర్ కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు.

## కృష్ణా నది చెంతనే ఉన్నా.. గుక్కెడు నీటికి కష్టాలు...!

**క్రైమ్ మిర్రర్ , పాలకీడు :** కృష్ణా నది కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ పాలకీడు మండలంలోని పలు గ్రామాల ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. జాన్‌పహాడ్ దర్గా, జాన్‌పాడు, చెరువు తండా, గుండ్లపాడు, కోమటికుంట, హనుమయ్యగూడెం తదితర గ్రామపంచాయతీల పరిధిలో కరువు కాలం , వేసవి కాలంలో నీటి సమస్య మరింత తీవ్రరూపం దాల్చుతోంది. అనేక కుటుంబాలు తాగునీటి కోసం, కనీస అవసరాలకు ట్యాంకర్ల ద్వారా లేదా దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నప్పటికీ శాశ్వత పరిష్కారం మాత్రం లభించలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోర్లు, చేతిపంపులు, స్థానిక నీటి వనరులపై ఆధారపడుతున్న ప్రజలకు ఎల్ నినో ప్రభావం వలన భూగర్భజలాలు తగ్గిపోవడంతో సమస్య మరింత తీవ్రమవుతోంది.

**నది పక్కనే ఉన్నా.. నీరు ఎందుకు లేదు..?**

కృష్ణా నది సమీపంలో ఉన్న గ్రామాలకు పైప్‌లైన్ ద్వారా నీటిని తీసుకువచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఇప్పటివరకు శాశ్వత తాగునీటి వ్యవస్థ ఏర్పాటు కాలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు నది నీరు అందుబాటులో ఉండగా, మరోవైపు ప్రజలు గుక్కెడు తాగునీటి కోసం ఇబ్బందులు పడటం అధికారుల దృష్టిని ఆకర్షించాల్సిన అంశమని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

**ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి పెట్టాలి..?**

గత రెండు దశాబ్దాలుగా ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించిన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాలు మారినా గ్రామాల తాగునీటి సమస్య మాత్రం కొనసాగుతోందని ప్రజలు అంటున్నారు. ప్రస్తుతం రాష్ట్ర మంత్రిగా ఉన్న ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే ఈ పరిస్థితి ఉండటం బాధాకరమని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఇది కేవలం వేసవికాలపు, కరువుకాలపు సమస్యగా కాకుండా శాశ్వత తాగునీటి సమస్యగా గుర్తించి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**కృష్ణా నది నుంచి ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటు చేయాలి..జాన్ పహాడ్ దర్గా ఉపసర్పంచ్ రాజు రాథోడ్**

జాన్‌పహాడ్ దర్గా, జాన్‌పాడు, చెరువు తండా, గుండ్లపాడు, కోమటికుంట, హనుమయ్యగూడెం తదితర గ్రామాలను కలుపుతూ కృష్ణా నది నుంచి ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటు చేసి శుద్ధి చేసిన తాగునీటిని ప్రతి గ్రామానికి అందించాలని జాన్ పహాడ్ దర్గా గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ రాజు రాథోడ్ డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా అవసరమైన చోట్ల నీటి నిల్వ ట్యాంకులు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, పంపింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేసి ప్రతి ఇంటికీ నిరంతర తాగునీటి సరఫరా అందించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించేలా చర్యలు తీసుకోవాలని ప్రజల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

**జిల్లా అధికారులు వెంటనే సర్వే చేయాలి..!**

జిల్లా కలెక్టర్, గ్రామీణ నీటి సరఫరా అధికారులు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ఈ గ్రామాల్లో తక్షణమే క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి నీటి అవసరాలను అంచనా వేయాలని ప్రజలు కోరుతున్నారు. కృష్ణా నది నుంచి నీటిని తీసుకురావడానికి అవసరమైన సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిశీలించి, అంచనాలు రూపొందించి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**మంత్రి చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలి... ప్రజలు**

కృష్ణా నది మా కళ్ల ముందే ప్రవహిస్తున్నా.. మా గ్రామాల్లో తాగడానికి చుక్క నీరు లేకపోవడం ఇకనైనా ముగియాలి. తాత్కాలిక నీటి సరఫరా కాకుండా కృష్ణా నది నుంచి శాశ్వత పైప్‌లైన్ ఏర్పాటు చేసి మా గ్రామాల తాగునీటి సమస్యను పరిష్కరించాలి అని గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ప్రజల తాగునీటి హక్కును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించి శాశ్వత తాగునీటి ప్రాజెక్టును మంజూరు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.



## అరుతడి పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచన

**బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గోరిపెల్లి మల్లారెడ్డి**



**ఆత్మకూరు(ఎం),ఆగస్టు 25/క్రైమ్ మిర్రర్::** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రైతులకు అరుతడీ పంటలు వరి గోధుమ మొక్కజొన్న పత్తి వేరుశనగ మిర్చి కూరగాయలు పండించే రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచన తెలిపిన ఆత్మకూరు (ఎం)మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి గోరిపెల్లి మల్లారెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు పంటలపై పూర్తి అవగాహన ఉంటే సంవత్సరంలో ఎక్కువ ఆదాయం వస్తుంది అంతే కాకుండా భూమి సారాన్ని కాపాడడానికి మరియు మెరుగుపరచడానికి అరుతడీ పంటలు సహాయపడతాయి అలాగే ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకు ఎకరం సోలార్ విద్యుత్ కంచె ఏర్పాటు చేయాలని వారు తెలిపారు.

## వికలాంగులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం మనందరి బాధ్యత

**వికలాంగుల సాధికారత కార్యక్రమంలో పాల్గొన్న పట్వారీ శశిధర్**

**కూకట్ పల్లి, ఆగస్టు 25 (క్రైమ్ మిర్రర్) :** వికలాంగులను సమాజంలో ఒకరిగా చూస్తూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడం మనందరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్, ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ లో వికలాంగుల కోసం, సామాజిక న్యాయం కోసం సమగ్ర సమాజాల నిర్మాణం -- వికలాంగుల సాధికారత (2026--2030) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగుల సంక్షేమం, వారి హక్కులు, ఆత్మవిశ్వాసం, సమాజంలో సమాన అవకాశాల కల్పనపై అవగాహన కల్పించారు. ఈ సేవా కార్యక్రమంలో "ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు" పట్వారీ శశిధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ఈ సందర్భంగా పట్వారీ శశిధర్ మాట్లాడుతూ వికలాంగుల సాధికారత కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో సంతోషంగా ఉందని, వికలాంగులు సమాజంలో ఎవరికీ తక్కువ కాదు. వారికి సమాన అవకాశాలు, గౌరవం, విద్య, ఉపాధి, అవసరమైన సహాయ సహకారాలు అందించడం మనందరి బాధ్యత, వికలాంగులకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. వికలాంగులకు అండగా నిలిచి, వారిని సమాజంలో సమాన భాగస్వాములుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేయటానికి తన వంతు సహాయం కుడా చేస్తా అని ఆయన అన్నారు. ఇలాంటి గొప్ప సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సేవ సంస్థ సభ్యులు, నాయకులు నాగ భూషణ్, శ్రీనివాస్, మహేష్, రఫీక్, సుధాకర్, రవీందర్, అరుణ్, బాబ్జి, ప్రవీణ్, వాలంటీర్స్, వికలాంగుల, కాలనీవాసులు, మహిళలు, యువకులు మరియు టీం పట్వారీ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** కల్వకుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదినం సందర్భంగా కడ్తాల్ మండలానికి చెందిన నాయకులు హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లి ఘనంగా సన్మానించారు. కడ్తాల్ మాజీ జెడ్పీటీసీ, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ తదితరులు జైపాల్ యాదవ్‌ను కలిసి శాలువా కప్పి, పూలమాల వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి జైపాల్ యాదవ్ ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. పదవిలో ఉన్నా లేకపోయినా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు. నిరుపేదలకు, పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలిచారని గుర్తుచేశారు. జైపాల్ యాదవ్ ఆయురారోగ్యాలతో నూరేళ్లు వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పరమేష్, అర్జున్ రావు, డైరెక్టర్ జోగు వీరయ్య, సర్పంచ్ ప్రియా రమేష్ నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, మంగళపల్లి నరసింహ, కోట్య, గోపాల్, పర్వతాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రఘుపతి పేటలో ఘనంగా వన మహోత్సవం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అదనపు కలెక్టర్ దేవసహాయం అన్నారు. కల్వకుర్తి మండలం రఘుపతిపేట గ్రామంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మొక్కను నాటారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. చెట్లు పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు ప్రజలకు స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తాయని తెలిపారు. వనమహోత్సవంలో భాగంగా విస్తృతంగా మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కల సంరక్షణను సామాజిక బాధ్యతగా భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గీత, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏపీఓ సుగురు రాజు, ఏపీఎం పల్లె చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి భారతమ్మ, టీఏ సురేష్, ఎఫ్ఏ నరేందర్, ఉప సర్పంచ్ తదితరులతో పాటు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# భక్తికి స్వరం..పాటకు పరవశం..!!

- పుష్కర కాలంగా ఆధ్యాత్మిక గీతాల ఆలాపన
- అయ్యప్ప పాటలతో భక్తులను మైమరపిస్తున్న సమ్మయ్య
- ఆధ్యాత్మిక గానంలో తనకంటూ ప్రత్యేక స్థానం
- అమరేశ్వరుడి కీర్తనలతో ప్రత్యేక ముద్ర



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి** పాటను కేవలం వినిపించడం కాదు.. భక్తి భావాన్ని ప్రతి ఒక్కరి హృదయానికి చేరేలా ఆలపించడం ఆయన ప్రత్యేకత. ఆధ్యాత్మికతను పాటల రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్తూ, పుష్కర కాలంగా తన గానంతో భక్తులను పరవశింపజేస్తున్న కళాకారుడు సబ్బని సమ్మయ్య (పాటల సమ్మయ్య), జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామానికి చెందిన సమ్మయ్య.. స్థానికంగా గాన కోకిలగా గుర్తింపు పొందారు.

### భక్తి పాటలతో ప్రత్యేక గుర్తింపు..

చిన్ననాటి నుంచే పాటలపై ఆసక్తి పెంచుకున్న సమ్మయ్య, కాలక్రమంలో ఆధ్యాత్మిక పాటలను తన గాన ప్రస్థానానికి ప్రధానంగా ఎంచుకున్నారు. ముఖ్యంగా అయ్యప్ప స్వామి భక్తి గీతాలను తనదైన శైలిలో ఆలపిస్తూ భక్తుల మనసులను ఆకట్టుకుంటున్నారు. అయ్యప్ప మాలధారణ, ఇరుముడి, స్వామి పూజలు, భజనలు తదితర సందర్భాల్లో ఆయన ఆలపించే పాటలకు ప్రత్యేక ఆదరణ లభిస్తోంది. అయ్యప్ప స్వామిపై ఉన్న భక్తిని పాటల రూపంలో వ్యక్తీకరిస్తూ సమ్మయ్య అనేక భక్తి గీతాలను ఆలపించారు. స్వామి నామస్మరణతో సాగే ఆయన గానంలో భక్తి భావం ఉట్టిపడుతుందని స్థానికులు చెబుతున్నారు. అయ్యప్ప దీక్ష తీసుకునే భక్తులకు ఆయన పాటలు ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తున్నాయని పలువురు పేర్కొంటున్నారు.

### అమరేశ్వర స్వామిపై అనేక పాటలు..

అంబటిపల్లి గ్రామంలోని అమరేశ్వర స్వామిపై కూడా సబ్బని సమ్మయ్య అనేక పాటలను ఆలపించారు. గ్రామ దేవాలయ విశిష్టత, స్వామివారి మహిమను పాటల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. స్థానిక దేవాలయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, పండుగలు, భక్తి కార్యక్రమాల్లో ఆయన గానం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

### జిల్లాలో మారుమోగుతున్న సమ్మయ్య గానం

అంబటిపల్లి గ్రామానికే పరిమితం కాకుండా మహాదేవపూర్ మండలంతో పాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలు ప్రాంతాల్లో సబ్బని సమ్మయ్య గానం పరిచయమైంది. ఆధ్యాత్మిక కార్యక్రమం ఎక్కడ జరిగినా ఆయన పాటలకు ప్రత్యేక స్థానం లభిస్తోందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా అయ్యప్ప స్వామి భక్తులు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించే నిర్వాహకులు ఆయన గానాన్ని ఆదరిస్తున్నారు.

### కళను సేవగా భావిస్తూ..

పాటను వృత్తిగా మాత్రమే కాకుండా ఆధ్యాత్మిక సేవగా భావిస్తూ సమ్మయ్య తన గాన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. భక్తి పాటల ద్వారా యువతలో ఆధ్యాత్మిక భావన పెంపొందించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని స్థానిక దేవాలయాలు, దైవ సంప్రదాయాలను పాటల రూపంలో ప్రజలకు చేరువ చేయడంలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని గ్రామస్థులు పేర్కొంటున్నారు. పుష్కర కాలంగా తన గానంతో భక్తులను అలరిస్తూ వస్తున్న సబ్బని సమ్మయ్య.. అంబటిపల్లి గ్రామానికి మాత్రమే కాకుండా జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు ఆధ్యాత్మిక గానానికి ఒక ప్రత్యేక చిరునామాగా నిలుస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. భక్తి, సంగీతం, ఆధ్యాత్మికతను మేళవించి సాగుతున్న ఆయన గాన ప్రస్థానం మరింత ముందుకు సాగాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

**మీ స్వరం భక్తికి వారధి...**
**మీ గానం భక్తుల హృదయాలకు ఆనందం...**
**మీ కళకు శతకోటి వందనాలు.**

# చదువుకు తోడుగా 'సౌకర్యాల బాట'గా సూరారం..!!

- ఎంపీపీఎస్‌లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, షూల పంపిణీ
- పాఠశాల పుస్తకాలు, షూల పంపిణీతో విద్యార్థుల్లో ఉత్సాహం
- ఉపాధ్యాయులకు తల్లిదండ్రుల కృతజ్ఞతలు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, షూలను పంపిణీ చేశారు. విద్యార్థులకు విద్యతో పాటు అవసరమైన పాఠ్యపుస్తకాలు, షూలు అందుబాటులో ఉండటం ద్వారా వారు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరై చదువుపై మరింత ఆసక్తి పెంచుకునే అవకాశం ఉంటుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేకల ఎర్రయ్య, ఉపాధ్యాయులు ప్రకాష్, నాగరాజు, రమ్యశ్రీ, త్రివేణి పాల్గొని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, షూలను అందజేశారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, విద్యా సామగ్రి అందించడం ద్వారా వారి చదువుకు ప్రోత్సాహం లభిస్తుందని ఉపాధ్యాయులు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మేకల ఎర్రయ్య మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో పాఠశాలకు హాజరై శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. పాఠ్యపుస్తకాలు, షూలను సద్వినియోగం చేసుకుని విద్యలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల అభివృద్ధికి పాఠశాల ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ సహకరిస్తారని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, షూలు అందడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. తమ పిల్లల చదువుకు ఉపయోగపడేలా అవసరమైన సామగ్రిని అందించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని తల్లిదండ్రులు పేర్కొన్నారు.



# నేత్రదానంపై అవగాహన కల్పించాలి







డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్

**మంచిర్యాల: ఆగస్టు 25 (క్రైమ్ మిర్రర్) :** నేత్రదానంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ కోరారు. జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ, లైన్స్ క్లబ్ మంచిర్యాల ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం నేత్రదాన అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అవగాహన కరపత్రాలను విడుదల చేశారు.ఆగస్టు 25 నుంచి సెప్టెంబరు 8 వరకు జిల్లావ్యాప్తంగా నేత్రదానం, దాని ప్రాధాన్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు డీఎంహెచ్‌వో తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, మున్సిపల్ పరిధిలోని ఉద్యోగులు, సిబ్బందితో పాటు గ్రామాల్లో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, వైద్యాధికారుల ద్వారా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మహిళా సంఘాలకు కూడా నేత్రదానంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.కార్నియాకు గాయాలు, పోషకాహార లోపం, వంశపారంపర్య కారణాలు, రసాయనిక చర్యల వల్ల కొందరు చూపును కోల్పోతున్నారని నరేందర్ రాథోడ్ తెలిపారు. అటువంటి వారికి నేత్రదానం ద్వారా చూపును ప్రసాదించే అవకాశం ఉందన్నారు. అన్ని మతాలకు చెందిన వారు, స్త్రీ, పురుషులు అనే తేడా లేకుండా నేత్రదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్ మరణానంతరం నేత్రదానం చేస్తానని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారితోనూ నేత్రదాన ప్రతిజ్ఞ చేయించారు. చూపులేని వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రజలు నేత్రదానంపై అవగాహన పెంచుకోవాలని కోరారు.జిల్లా మాస్ మీడియా బృందం ఆధ్వర్యంలోనూ జిల్లావ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, మహిళా సంఘాల్లో నేత్రదాన ఆవశ్యకతను వివరించాలని సూచించారు.నేత్రదానంపై అవగాహన కల్పించడంతో పాటు ప్రజలకు ఉపయోగపడే పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న లైన్స్ క్లబ్ మంచిర్యాల సేవలను డీఎంహెచ్‌వో అభినందించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు. జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలు కూడా నేత్రదానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సంచాలకులు డాక్టర్ అశోక్‌కుమార్, నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ శ్రీధర్, జిల్లా కంటి అధికారి శ్రీ శంకర్, జిల్లా మాస్ మీడియా అధికారులు బుక్కా వెంకటేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, రషీద్, నర్సింగ్ అధికారులు, సీహెచ్‌వోలు పుట్ట సత్తయ్య, నాందేవ్, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు, కార్యదర్శి, శ్రీ మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సూరారంలో ఘనంగా ప్రత్యేక వన మహోత్సవం..!!

- మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతిజ్ఞ
- పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి
- వన సంపదను కాపాడుకోవడం మనందరి కర్తవ్యం: మడక ప్రతాప్



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో మంగళవారం ప్రత్యేక వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూరారం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడక ప్రతాప్ పాటు గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. చెట్లు మానవాళికి ప్రాణవాయువును అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. నేటి తరానికి పచ్చని వాతావరణాన్ని అందించడంతో పాటు భావితరాలకు ఆరోగ్యకరమైన జీవన వాతావరణం కల్పించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మొక్క నాటడం ఒక్కటే బాధ్యత కాదని.. నాటిన మొక్కను చెట్టుగా పెంచే వరకు సంరక్షించడమే అసలైన బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామంలో నాటిన ప్రతి మొక్కకు క్రమం తప్పకుండా నీరు అందించి, పశువుల బారిన పడకుండా రక్షణ కల్పించాలని సూచించారు. ప్రస్తుత కాలంలో పర్యావరణ కాలుష్యం, వాతావరణ మార్పుల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో చెట్ల పెంపకం మరింత అవసరమైందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచడం ద్వారా స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణం అందుబాటులోకి వస్తుందని అన్నారు. ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాల్లో కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలని కోరారు. మొక్కలు పెంచడం వల్ల భవిష్యత్ తరాలకు ఉపయోగపడటమే కాకుండా గ్రామంలో పచ్చదనం విస్తరించి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక వన మహోత్సవంలో భాగంగా నాటిన మొక్కలను కేవలం కార్యక్రమం పూర్తయిన తర్వాత వదిలేయకుండా, వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రభుత్వం సూచించింది. సూరారం గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమం సందర్భంగా మొక్క నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం.. భావితరాలకు పచ్చని భవిష్యత్తును అందిద్దాం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు గ్రామ అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.



## విద్యా సామర్థ్యాలు పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి : కలెక్టర్ చంద్రశేఖర్

కంచనపల్లి ప్రభుత్వ పాఠశాల తనిఖీ చేసిన కలెక్టర్

**నల్లగొండ జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** విద్యార్థులలో కనీస విద్య సామర్థ్యాలు పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం అయన నల్గొండ మండలం, కంచనపల్లి మండల ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థికి చదవడం ,రాయడంతో పాటు, తెలుగు ,ఇంగ్లీష్ లలో పదాలకు అర్థాలు తెలిసే విధంగా నేర్పించాలని,ప్రాథమిక స్థాయిలో కనీస విద్యా సామర్థ్యాలు పెంపొందినప్పుడే పై తరగతులకు వెళ్లిన సందర్భంలో విషయం సులభంగా అర్థమవుతుందని, ఈ విషయంపై ఉపాధ్యాయులు ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. అలాగే కొత్త పదాలకు అర్థాలతో పాటు, చదవడం, రాయడం ప్రాక్టీస్ చేయించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ యూనిఫామ్స్ గురించి అడిగారు. అందరికీ యూనిఫామ్ అందించడం జరుగుతుందని, యూనిఫాం వచ్చినవారు సరైన విధంగా ఉన్నది సరిచూసుకోవాలని, అవసరమైతే పాఠశాలలోనే ఆల్టరేషన్ చేయించేందుకు టైలర్లను పాఠశాలకు పిలిపించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాల పరిసరాలను, తరగతి గదులను పరిశీలించారు. స్థానిక సర్పంచ్ మహేశ్వరి తో మాట్లాడుతూ విద్యార్థుల విద్యా సామర్థ్యాల పెంపుదలకు స తరచు పాఠశాలను సందర్శించి వారి విద్యాభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు.

## చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

**రామకృష్ణాపూర్, ఆగస్టు 25(క్రైమ్ మిర్రర్) :** తాళం వేసిన ఇంట్లో చొరబడి బంగారు, వెండి ఆభరణాలు దొంగిలించిన నిందితుడిని రామకృష్ణాపూర్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. ఎస్సై జె. శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మాపూర్ గ్రామంలోని పద్మావతి కాలనీకి చెందిన రెడ్డిమల్ల శోభారాణి (51) ఈ నెల 20న కుటుంబ సమేతంగా హైదరాబాద్‌లోని కుమార్తె ఇంటికి వెళ్లారు. సోమవారం (ఆగస్టు 24) ఉదయం తిరిగి వచ్చి చూడగా ఇంటి ప్రధాన ద్వారంతో పాటు అల్మారా తాళాలు పగులగొట్టి ఉన్నాయి. అందులోని 1 తులాల వెండి గొలుసు, 6 తులాల ముడి వెండి, 3 తులాల వెండి నాణేలు, ఒక బంగారు పుస్తె గుండు మాయమైనట్లు గుర్తించి బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు మంగళవారం ఉదయం తిమ్మాపూర్ చౌరస్తాలోని కేక్‌జోన్ బేకరీ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా తప్పించుకునేందుకు యత్నించిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడు మందమర్రి 3వ జోన్‌కు చెందిన సిరికొండ శంకర్ (38)గా గుర్తించారు. నిందితుడు ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ న్యూ తిమ్మాపూర్‌లో నివాసముంటున్నాడని ఎస్సై తెలిపారు.



# ఓటర్ల జాబితాపై అప్రమత్తంగా ఉండాలి: బి ఎల్ ఎ లకు నాయకుల సూచన

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నియోజకవర్గ స్థాయి బూత్ లెవల్ ఏజెంట్లు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ఓటర్ల జాబితాను నిశితంగా పరిశీలించాలని నాగర్‌కర్నూల్ పార్లమెంటరీ ఇన్‌చార్జి రాచమల్ల సిద్దేశ్వర్ సూచించారు. వెల్దండ మండలంలోని తోడేటి చెన్నారెడ్డి గార్డెన్స్ లో కల్వకుర్తి నియోజకవర్గ స్థాయి బిఎల్ఎ లతో విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పార్లమెంటరీ ఇన్‌చార్జి రాచమల్ల సిద్దేశ్వర్ హాజరై పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా సిద్దేశ్వర్ మాట్లాడుతూ.. ఈ నెల 27న ప్రతి గ్రామపంచాయతీలో నిర్వహించనున్న గ్రామసభలకు పార్టీకి చెందిన బిఎల్ఎ లు, ముఖ్య నాయకులు సమన్వయంతో హాజరై ఓటర్ల జాబితాను పరిశీలించాలని సూచించారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటు కూడా అకారణంగా తొలగించబడకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి ఓటరును పరిరక్షించుకోవడం పార్టీ నాయకులు, కార్యకర్తల బాధ్యత అని పేర్కొన్నారు. ఓటర్లకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని బిఎల్ఎ లకు సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి బి ఎల్ ఎ పార్టీ అప్పగించిన బాధ్యతలను పూర్తి స్థాయిలో నిర్వర్తిస్తూ పార్టీ సంస్థాగత బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. సమావేశంలో జిల్లా స్థాయి నాయకులు, మండల స్థాయి



ముఖ్య నాయకులు, బిఎల్ఎ లు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**వనమహోత్సవంలో ఎమ్మెల్యే....**

కల్వకుర్తి పట్టణంలోని జేపీ నగర్ కళాశాలలో వనమహోత్సవం సందర్భంగా నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న కల్వకుర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్‌ను ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎల్ ఎన్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జన్మదిన వేడుకలు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి జైపాల్ యాదవ్‌ను ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ.. జైపాల్ యాదవ్ ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ నిరంతరం ప్రజా సేవకు అంకితమైన నాయకుడని కొనియాడారు. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు, ప్రజల పట్ల చూపిన ఆప్యాయత, అందరికీ అందుబాటులో ఉండే నాయకత్వ లక్షణాలు ప్రజల హృదయాల్లో ఆయనకు ప్రత్యేక స్థానం కల్పించాయని అన్నారు. ఆయనకు ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణే ఆయన నాయకత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు..జైపాల్ యాదవ్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు మరింత సేవ చేయాలని కోరుకున్నారు..ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జైపాల్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయనతో తమ అనుబంధాన్ని, అభిమానాన్ని చాటుకున్నారు.

## మత్తుకు బానిస కావొద్దు: డీఎంహెచ్ఓ

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని 'డ్రగ్ అడిక్షన్ సెంటర్' పరిశీలన

**మంచిర్యాల,ఆగస్టు 25 (క్రైమ్ మిర్రర్) :** మాదకద్రవ్యాలు, ఆల్కహాల్‌కు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ సూచించారు. మంగళవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని మానసిక ఆరోగ్యం, పాలియేటివ్ కేర్, డ్రగ్ అడిక్షన్ సెంటర్‌ను ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ నాయక్‌తో కలిసి ఆయన సందర్శించారు.అక్కడ బాధితులకు అందిస్తున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేసి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ.. ప్రస్తుతం సెంటర్‌లో 13 మందికి ప్రత్యేక వైద్యంతో పాటు కౌన్సిలింగ్ అందిస్తున్నట్లు తెలిపారు. సేవలందిస్తున్న మానసిక ఆరోగ్య నిపుణులు డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ రామ్ నాయక్‌లను అభినందించారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆల్కహాల్, మత్తు పదార్థాల వల్ల కాలేయం, ఊపిరితిత్తులకు సంబంధించిన తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తాయని హెచ్చరించారు. యువత, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని డీఎంహెచ్ఓ కోరారు. మత్తు పదార్థాలు శారీరక ఆరోగ్యాన్నే కాకుండా సామర్థ్యాన్ని, కుటుంబ సంబంధాలను, భవిష్యత్తును దెబ్బతీస్తాయన్నారు. మానసిక ఒత్తిడి, ఇతర సమస్యలు ఉన్నవారు ఉచిత కౌన్సిలింగ్ కొరకు టోల్ ఫ్రీ నంబర్ 14416 (టెలీ మానస్)ను సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని సూచించారు. సెంటర్‌లో మందులతో పాటు కౌన్సిలింగ్ ఇస్తారని తెలిపారు.



## మొక్కలే మానవ మనుగడకు జీవనాధారం..రక్షించే బాధ్యత మనందరిది

**మునుగోడులో వన మహోత్సవ కార్యక్రమం**

**మునుగోడు క్రైమ్ మిర్రర్( ఆగస్టు 25) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, అటవీ శాఖ,పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మునుగోడు గ్రామ పంచాయతీలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ తరుణ్ చక్రవర్తి,ఎంపీడీఓ వెంకటేశ్వర్ రెడ్డి,మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ లు ముఖ్య అతిథులుగా హాజరై వివిధ శాఖల అధికారులతో కలిసి కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మొక్కలే మానవ మనుగడకు జీవనాధారమని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.భావితరాలకు స్వచ్ఛమైన గాలిని, పచ్చని పర్యావరణాన్ని అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో మునుగోడు ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎండీ హఫీస్ ఖాన్,పంచాయతీరాజ్ ఏఈ సతీష్ రెడ్డి,సూపరింటెండెంట్ విజయభాస్కర్,మునుగోడు ఫారెస్ట్ అధికారి ఎస్ సుచరిత,మండల పంచాయతీ అధికారి కేదార్‌నాథ్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి,ఇండ్ల నాగరాజు,పర్యావరణ వేత జీడిమెట్ల రవీందర్,అటవీ శాఖ అధికారులు,ఉపాధి హామీ అధికారులు, సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు సొంతింటి భరోసా..

**ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే కశిరెడ్డి**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** గుడిసెల్లో జీవనం సాగిస్తూ సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న 17 నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా భరోసా లభించింది. వెల్దండ మండల ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపికైన 17 మంది లబ్ధిదారులకు కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి మంగళవారం ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన పత్రాలను అందజేశారు. మండల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారుల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఏళ్ల తరబడి గుడిసెల్లో నివసిస్తూ కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. అర్హత కలిగిన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇల్లు లేని పేదలను గుర్తించి, అర్హత ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా గుడిసెల్లో జీవనం సాగిస్తూ సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న తమకు ప్రభుత్వం అండగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం తమ కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొంటూ ఎమ్మెల్యేకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఎంపీడీఓ కార్యాలయ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





# వన మహోత్సవంలో మొక్కలు నాటిన పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్

క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి: గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న మాస్ ప్లాంటేషన్ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సురేందర్ గౌడ్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా పర్వేద గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కూడా సర్పంచ్ సురేందర్ గౌడ్ మొక్కలు నాటారు. పాఠశాల ఆవరణలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు మొక్కల సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వనమహోత్సవం కార్యక్రమం

ఆత్మకూరు(ఎం),ఆగస్టు25/క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజు వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు(ఎం),రాయిపల్లి, సర్వేపల్లి గ్రామాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జె రాములు నాయక్,ఆయా గ్రామాల సర్పంచ్‌లు బీసు ధనలక్ష్మి , అంజయ్య , సర్వేపల్లి ఉపసర్పంచ్ వెంకటేష్ ,ఏపీఓ బి రమేష్ గౌడ్,టీఏలు ఏ మల్లేష్ యాదవ్,జె యాదిరెడ్డి,డి శ్రీశైలం గౌడ్, డి నిర్మల, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు కూలీలు పాల్గొని మొక్కలు నాటారు.పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం మరియు గ్రామాలను హరిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది.



# బీసీలకు జనాభా ప్రాతిపదికన వాటా ఇవ్వాలి

మండల్ సిఫారసులు అమలు చేయాలి.. జీవో 97ను రద్దు చేయాలి: నరెడ్ల శ్రీనివాస్



మంచిర్యాల, ఆగస్టు 25(క్రైమ్ మిర్రర్) : బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాలు, రాజకీయాలు, ఆర్థిక రంగాల్లో సముచిత వాటా కల్పించాలని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి నరెడ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బీపీ మండల్ 108వ జయంతిని పురస్కరించుకుని మంచిర్యాల ఐబీ చౌరస్తాలో బీసీ సమాజ్ ఆధ్వర్యంలో మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. బీపీ మండల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీల సామాజిక, విద్యా, ఆర్థిక అభివృద్ధి కోసం మండల్ కమిషన్ చేసిన సిఫారసులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమర్థంగా అమలు చేయాలని కోరారు. విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సి ఉన్నా పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడంతో విద్యార్థులు, యువత, నిరుద్యోగులు, ఉద్యోగులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. “మా జనాభా ఎంత ఉంటే మా వాటా అంత ఇవ్వాలి” అనే సూత్రంతో బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తే బీసీ సమాజ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా చైతన్య ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**జీవో 97 ఉపసంహరించాలి**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన జీవో 97ను వెంటనే రద్దు చేయాలని నరెడ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జీవో వల్ల పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. పాలిటెక్నిక్ విద్యను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.స్కిల్ ఇండియా, ప్రైవేటు విశ్వవిద్యాలయాలతో అనుసంధానం చేసే ‘శక్తి’ పాలసీలో పాలిటెక్నిక్ విద్యను విలీనం చేసే ప్రయత్నాలు విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తాయని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ ప్రత్యేక సాంకేతిక విద్య అని, దాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జీవో 97ను ఉపసంహరించుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ జిల్లా ఉపాధ్యక్షుడు వైద్య భాస్కర్, ప్రజావాణి సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు మహేష్ వర్మ, సీనియర్ నాయకుడు దుర్గం రాజేష్‌గౌడ్, నాయకులు ఎండీ లతీఫ్, జక్కం రవీందర్, ఎండీ హుస్సేన్, గుండ్ల లక్ష్మణ్, వెన్నంపల్లి మురళి, పల్లపు శ్రీనివాస్, తోట సుధాకర్, బింగి చిన్న టిక్కయ్య, చింతం గోదాజీ తదితరులు పాల్గొన్నారు.

# మోతే బాధిత కుటుంబానికి ప్రభుత్వం భరోసా..

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా కలెక్టర్,ఎస్పీ

బాధిత కుటుంబానికి అట్రాసిటీ కేసు పరిహారం ఉత్తర్వులు అందజేత

ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్షలు పడేలా చూస్తాం: కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

డీఎస్పీని దర్యాప్తు అధికారిగా నియమించాం.. నిపుణులైన అడ్వకేట్ సలహాలు తీసుకుంటున్నాం: ఎస్పీ నరసింహ

క్రైమ్ మిర్రర్, సూర్యాపేట :

మోతే మండలం బిక్యా తండాకు చెందిన భార్య, భర్తలు నాగులు, బుజా ఇటీవల దారుణ హత్యకు గురైన దంపతుల కుటుంబ సభ్యులకు జిల్లా యంత్రాంగం పూర్తి అండగా ఉంటుందని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ భరోసా కల్పించారు. మంగళవారం నాడు వారు స్వయంగా బిక్యా తండాలోని బాధిత దంపతుల నివాసానికి వెళ్లి, వారి కుమార్తెలు జ్యోతి, సంధ్య లను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పరంగా అట్రాసిటీ కేసు కింద రావాల్సిన ఆర్థిక సహాయంలో మొదటి విడతగా 50 శాతం 4.2 లక్షలు నగదును బాధితుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపి, అందుకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ఉత్తర్వులను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ ఇలాంటి ఘోరమైన సంఘటన జరగడం అత్యంత బాధాకరమన్నారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పడానికి, జిల్లా యంత్రాంగం వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇవ్వడానికే తాము ఇక్కడికి వచ్చామని పేర్కొన్నారు. ఈ కేసులో పోలీసులు ప్రతి చిన్న ఆధారాన్ని అత్యంత నిశితంగా సేకరిస్తున్నారని, చార్జ్‌షీట్‌ను త్వరగా సిద్ధం చేసి కోర్టుకు పంపుతామని చెప్పారు. నేరస్థులకు వీలైనంత త్వరగా కఠిన శిక్షలు పడేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని, ఈ జంట హత్యల కేసులో నిందితులను హత్య జరిగిన 24 గంటలు గడవక ముందే గుర్తించి రిమాండ్‌కు తరలించామని వెల్లడించారు. కేసును అత్యంత పారదర్శకంగా, లోతుగా దర్యాప్తు చేయడానికి విచారణ అధికారిగా డీఎస్పీ నీ అధికారిని నియమించినట్లు తెలిపారు. నిందితులను కోర్టు ద్వారా తిరిగి పోలీస్ కస్టడీలోకి తీసుకుని, అన్ని కోణాల్లో విచారించి పక్కా ఆధారాలను రికార్డు చేస్తామన్నారు. బాధితులకు న్యాయం జరిగేందుకు ఈ కేసులో నిపుణులైన అడ్వకేట్‌ను సహాయంగా నియమించామని, కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు పంపించి త్వరగా కేసును పరిష్కరింరించి నిందితులకు తొందరగా పెద్ద శిక్షలు పడేలా కృషి చేస్తున్నామని ఎస్పీ వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులతో పాటు డీఎస్పీలు ప్రసన్న కుమార్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ వేణు మాధవ్, స్థానిక తహసీల్దార్ వెంకన్న , సీఐ రామకృష్ణా రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఇతర మండల అధికారులు , గ్రామస్థులు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా దిగోజు నర్సింహా చారి

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు25/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా మంగళవారం రోజు ప్రభుత్వ విప్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బీర్ల ఐలయ్య చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా మాజీ పిఏసిఎస్ చైర్మన్ మరియు మాజీ ఎంపీటీసీగా సేవలందించిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు దిగోజు నర్సింహా చారికి నియామక పత్రం అందించడం జరిగింది. గత 40 సంవత్సరాలుగా పదవి ఉన్నా లేకున్నా పార్టీ కోసం ఎనలేని కృషి చేసిన నర్సింహా చారిని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శాలువాతో సన్మానించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందటి అనంతరెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్,ప్రధాన కార్యదర్శి జన్నాయికోడె నగేష్ ,మాజీ జెడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్తా,మాజీ ఎంపిటిసి కట్టెకోల హనుమంత్ గౌడ్,మాజీ సర్పంచ్ కొసన కిష్టయ్య ,కిసాన్ సెల్ అధ్యక్షులు నోముల వెంకట్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మురారిశెట్టి మల్లేశం ,మామిడి నర్సిరెడ్డి , ఎన్ ఎస్ యూ ఐ జిల్లా కార్యదర్శి తొండల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఆర్ గార్డెన్లో ఆత్మకూరు(ఎం)రెడ్డి సంఘం సమావేశం

**రెడ్డి సంఘం అభివృద్ధికి పాటుపడుదాం మండల రెడ్డి సంఘం అధ్యక్షులు బొబ్బల ఇంద్రా రెడ్డి**

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు25/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఎం ఎస్ ఆర్ గార్డెన్స్ లో మంగళ వారం ఏర్పాటు చేసిన ఆత్మకూరు గ్రామ రెడ్డి సంఘం సమావేశంలో త్వరలో గ్రామ రెడ్డి సంఘం ఏర్పాటు, కష్ట సమయాల్లో పేద రెడ్డి సోదరులకు సాయం చేయడం,నిరుపేద రెడ్డి విద్యార్థులు విద్యా ఉద్యోగ ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ సద్వినియోగం చేసుకోవడం,రెడ్డి సంఘం భవనం నిర్మాణం కోసం భూమి ఉన్న ప్రతి రైతుకు రైతు భీమా పునఃరుద్ధరించడం కోసం కృషి చేయడంపై రెడ్డి సంఘం మండల అధ్యక్షులు బొబ్బల ఇంద్రా రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు జక్క శివా రెడ్డి, బొబ్బల లాల్ రెడ్డి,పద్మా రెడ్డి, యాస పద్మా రెడ్డి, ఇంద్రా రెడ్డి, పిన్నింటి మోహన్ రెడ్డి, పనుమటి సత్తి రెడ్డి,నోముల వెంకట్ రెడ్డి,పాశం వెంకట్ రెడ్డి, అనంత రెడ్డి,జిల్లాల మల్లారెడ్డి, బూరెడ్డి మల్లా రెడ్డి,సోలిపురం శ్రీనివాస్ రెడ్డి,కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,యాస వెంకట్ రెడ్డి,అంజి రెడ్డి,నాగం శ్రీ రాం రెడ్డి,పాశం శేఖర్ రెడ్డి,యాస ప్రతాప్ రెడ్డి,నర్సి రెడ్డి,కందడి నరేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరం

**పివిఎన్ కాలనీలో సీసీ కెమెరాలు ప్రారంభించిన సిఐ విజయ్ కుమార్**

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** శాంతి భద్రత పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని మల్కాజిగిరి సిఐ విజయకుమార్ పేర్కొన్నారు సోమవారం మల్కాజ్గిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని పీవీఎన్ కాలనీలోని అపోలో హైట్స్ అపార్ట్మెంట్లో, అపార్ట్మెంట్ యజమానులు ఏర్పాటు చేసిన 17 సీసీ కెమెరాలను మల్కాజిగిరి పోలీసులచే జియో-ట్యాగింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మల్కాజిగిరి సీపీ సూచనల మేరకు "నేను సైతం ఢ మీ సురక్ష "కార్యక్రమంలో భాగంగా, గత వారం రోజులుగా పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ కాలనీలలో సుమారు 110 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి జియో-ట్యాగింగ్ చేశామని తెలిపారు. నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని, ముఖ్యమైన కూడళ్లు





మరియు అపార్ట్మెంట్లలో ప్రజలందరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శంకర్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ఐసీఎఫ్ఏఐ టెక్‌లో ప్రత్యేక కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** భారత అంతరిక్ష పరిశోధనా రంగం సాధిస్తున్న విజయాలను విద్యార్థులకు పరిచయం చేస్తూ, వారిలో శాస్త్రీయ దృక్పథం, సాంకేతిక అవగాహన, అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించే ఉద్దేశంతో ఐసీఎఫ్ఏఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్‌లోని సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో జాతీయ అంతరిక్ష దినోత్సవం--2026ను ఘనంగా నిర్వహించారు. ఏరోస్పేస్ క్లబ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని జాతీయ దూర సంజ్ఞాన కేంద్రం, ఇస్రోకు చెందిన 'అంతరిక్షం మన ముందుకు' అనే మొబైల్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారతదేశ అంతరిక్ష ప్రయాణం, వివిధ అంతరిక్ష ప్రయోగాలు, ఉపగ్రహ సాంకేతికతలు, భూ పరిశీలన వ్యవస్థలు తదితర అంశాలను విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకునేలా ఈ ప్రదర్శనను విద్యాసంస్థ ప్రాంగణానికి తీసుకువచ్చారు. విద్యార్థుల్లో అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు, పాఠ్యపుస్తకాల్లో నేర్చుకునే అంశాలను వాస్తవ ప్రపంచంలోని సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానించడమే కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిలిచింది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన పాఠశాల విద్యార్థులకు భారతదేశ అంతరిక్ష రంగం సాధించిన విజయాలను ప్రత్యక్షంగా తెలుసుకునే అరుదైన అవకాశం లభించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ దూర సంజ్ఞాన కేంద్రం, ఇస్రో హైదరాబాద్‌లో విద్యార్థులు, ప్రజలకు అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన కల్పించే విభాగం అధిపతి డాక్టర్ ఆర్. శ్రీనివాస్ హాజరయ్యారు. ఆయనకు ఐసీఎఫ్ఏఐ హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ వినయ్ కుమార్, సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.ఎల్. నారాయణ, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్. శ్రీనివాస్ మాట్లాడుతూ భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రస్థానం, చారిత్రాత్మక విజయాలు, భవిష్యత్ లక్ష్యాలను వివరించారు. అంతరిక్ష సాంకేతికత కేవలం అంతరిక్ష అన్వేషణకే పరిమితం కాదని, వ్యవసాయం, వాతావరణ అంచనాలు, విపత్తుల నిర్వహణ, సమాచార వ్యవస్థలు, భూ పరిశీలన వంటి అనేక రంగాల్లో ప్రజల జీవితాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. అంతరిక్ష విజ్ఞానం, సాంకేతిక రంగాల్లో ఉన్న అవకాశాలను విద్యార్థులు గుర్తించి, వాటిని అన్వేషించాలని సూచించారు.

**'అంతరిక్షం మన ముందుకు' ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ**

కార్యక్రమంలో ఏర్పాటు చేసిన మొబైల్ అంతరిక్ష ప్రదర్శన విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. భారతదేశ అంతరిక్ష ప్రయోగాలు, ఉపగ్రహాలు, ప్రయోగ వాహనాలు, అంతరిక్ష సాంకేతికతలకు సంబంధించిన పరస్పర చర్యల ప్రదర్శనలు, ఉపగ్రహ నమూనాలు, దృశ్య పటాలు, పనిచేసే నమూనాలు,



శ్రవణ--దృశ్య ప్రదర్శనలు విద్యార్థులకు అందుబాటులో ఉంచారు. ఉపగ్రహ సమాచార వ్యవస్థలు, భూ పరిశీలన, గ్రహ అన్వేషణ, ప్రయోగ వాహనాల నిర్మాణాలు, మానవ అంతరిక్ష యాత్ర వంటి అనేక అంశాలను సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. ముఖ్యంగా భారతదేశ ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్ నమూనా, మంగళయాన్‌కు సంబంధించిన ప్రదర్శనలు విద్యార్థుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తించాయి.

**చంద్రుని ఉపరితల నమూనా ఆకర్షణ**

కార్యక్రమంలో ఏర్పాటు చేసిన భారీ చంద్రుని ఉపరితల నమూనా మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ నమూనా ఆధారంగా చంద్రుని అన్వేషణ, చంద్ర ఉపరితలంలోని గుంతల గుర్తింపు, పటాల రూపకల్పన, గ్రహ విజ్ఞానం వంటి అంశాలపై విద్యార్థులకు ఆసక్తికరమైన వివరణలు అందించారు. విద్యార్థులు ప్రదర్శనలను వీక్షించడమే కాకుండా వాటి వెనుక ఉన్న శాస్త్రీయ సూత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రయోజనాల గురించి ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. అధ్యాపకులు, పరిశోధకులు, ఇస్రో నిపుణులతో విద్యార్థులు జరిపిన పరస్పర చర్చలు కార్యక్రమానికి మరింత విలువను చేకూర్చాయి.

**గ్రామీణ విద్యార్థులకు ప్రత్యేక అవకాశం**

ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన 200 మందికి పైగా పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అంతరిక్ష విజ్ఞానం, భారత అంతరిక్ష ప్రయోగాలు, ఉపగ్రహ సాంకేతికతలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం ద్వారా వారికి పాఠ్యపుస్తక విజ్ఞానాన్ని వాస్తవ ప్రపంచ సాంకేతిక విజయాలతో అనుసంధానించుకునే అవకాశం లభించింది. చిన్న వయస్సులోనే అంతరిక్ష రంగంపై ఆసక్తి పెంపొందించడం, శాస్త్రీయంగా ఆలోచించేలా ప్రోత్సహించడం, భవిష్యత్‌లో శాస్త్ర, సాంకేతిక రంగాల్లో తమ అవకాశాలను అన్వేషించేలా ప్రేరణ కల్పించడం ఈ కార్యక్రమం ద్వారా సాధ్యమైంది.

# కాటారం నుంచి సామాజిక ఉద్యమానికి శంఖారావం..!!

- కాటారంలో నూతన మండల కమిటీ ఎన్నిక
- సామాజిక న్యాయం కోసం ఐక్యంగా ముందుకు సాగాలి : శ్యాంబాబు
- భవిష్యత్ ఉద్యమాలకు సిద్ధం కావాలి : బెల్లంపల్లి సురేష్




**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి మడిపల్లి శ్యాంబాబు మాదిగ పిలుపునిచ్చారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కాటారం మండల కేంద్రంలోని ఆర్ఎంబీ అతిథి గృహంలో మంగళవారం నూతన మండల కమిటీ ఎన్నిక సమావేశం నిర్వహించారు. మండల ఇన్‌చార్జి బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి మడిపల్లి శ్యాంబాబు మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు సెప్టెంబర్ 9న వరంగల్‌లో నిర్వహించనున్న జాతీయ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. సామాజిక అసమానతలను తొలగించి సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. సమాజంలో కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక అసమానతలపై భవిష్యత్‌లో మరిన్ని ఉద్యమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ఉద్యమాలను బలోపేతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. సామాజిక న్యాయం సాధించే వరకు ఐక్యంగా పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. నూతన మండల కమిటీ ఎన్నిక అనంతరం కాటారం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మంతెన మహేష్ మాదిగ, అధికార ప్రతినిధిగా కనకం నరేష్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా కోటపర్తి రాజకుమార్ మాదిగ, కార్యదర్శిగా కూరల్లో సాయి మాదిగ, ప్రధాన కార్యదర్శిగా మడిపల్లి నరేష్ మాదిగ, మండల అక్కపాకగా వెంకటేష్ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు సామాజిక ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. సెప్టెంబర్ 9న వరంగల్‌లో జరిగే జాతీయ మహాసభకు కాటారం మండలం నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేమునూరు జక్కన్న మాదిగ, మంతెన చిరంజీవి మాదిగతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ హేమ దుర్గా మాత ఆలయ 26వ వార్షికోత్సవం



**కూకట్ పల్లి; ఆగస్టు 25 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, మియాపూర్ డివిజన్ పరిధిలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ హేమ దుర్గా మాత అమ్మవారి ఆలయ 26వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. బండి రమేష్ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో బండి రమేష్ దంపతులు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంపై హేమ దుర్గా మాత అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, స్థానిక ప్రజలు, అమ్మవారి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# గంగాపురం ఆయాజ్‌కు యాదాద్రి జిల్లా మైనార్టీ అధ్యక్ష పదవి

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా మైనార్టీ అధ్యక్షుడిగా గంగాపురం గ్రామానికి చెందిన ఆయాజ్ నియమితులయ్యారు. పార్టీ నాయకత్వం తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ మైనార్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని ఆయాజ్ తెలిపారు. జిల్లా మైనార్టీ అధ్యక్షుడిగా తనను నియమించిన సందర్భంగా టీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇర్ఫాన్ అలీలకు ఆయాజ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని పేర్కొన్నారు. జిల్లాలోని మైనార్టీ వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు సమర్థవంతంగా అందేలా కృషి చేస్తానని ఆయాజ్ తెలిపారు.



మైనార్టీల విద్య, ఉపాధి, సంక్షేమం, సామాజిక అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. గంగాపురం గ్రామానికి చెందిన ఆయాజ్‌కు జిల్లా స్థాయిలో కీలక బాధ్యత దక్కడంతో గ్రామస్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలో ఆయాజ్ విజయవంతంగా రాణించాలని ఆకాంక్షించారు.



# ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఘనంగా వన మహోత్సవం కార్యక్రమం

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు25/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్,ఎంపీడీవో జె రాములు నాయక్,ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్ ,విబిజి రామ్ జి ఏపీవో రమేష్,టీఏ యది రెడ్డి , టీఏ దంతూరి శ్రీశైలం గౌడ్, ఆత్మకూరు(ఎం)పంచాయతీ కార్యదర్శి అంబోజు శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ వెల్మకన్నె సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బిసు చందర్ గౌడ్,బీజేపీ మండల నాయకులు యాస శ్రీనివాస్ రెడ్డి,యాస వెంకట్ రెడ్డి,నాతి బిక్షపతి,బొంత అంజయ్య తదితరులు పాల్గొన్నారు. వృక్షాలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.పచ్చదనం పెంపొందించి, భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే వన మహోత్సవం లక్ష్యం.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వన మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# విరివిగా మొక్కలు నాటాలి

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్)** వనమహోత్సవంలో భాగంగా మండల పరిధిలో వివిధ గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మండల ప్రత్యేక అధికారి ఎం.ఎ భారతి అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. నాటిన మొక్కలు బతికేలా క్రమం తప్పకుండా నీరు పోస్తూ సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.సునీత, పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుదాకర్ రెడ్డి, సర్పంచులు మహేశ్వరం మల్లికార్జున్,ఇమ్మడి జయకుమార్, కాస నరేందర్ యాదవ్, సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి, పాండవుల లింగయ్య, అనంతుల శ్రీనివాస్ గౌడ్, అంజపల్లి నర్సమ్మ, ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి, గోరంట్ల వెంకన్న, వల్లమల్ల నరేష్,పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

